క్లుప్తంగా

ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న ఆర్టిజన్ ప్రతినిధులు

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం విద్యుత్ శాఖలో పనిచేస్తూ అనారోగ్యంతో మరణించిన ఎండీ అక్బర్ కుటుంబానికి ఆర్టిజన్ కార్మికులు శుక్రవారం రూ. 20 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిజన్ కార్మికుల యూనియన్ ప్రతినిధులు వల్లాల యుగంధర్, విప్ప వేణుమోహన్, ఎస్.కోటేశ్వరరావు, గుర్రం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

డీడీలకు వడ్డీ కలిపి ఇవ్వాలి

నేలకొండపల్లి: గొర్రెల యూనిట్లకు డీడీలు తీసిన వారికి వడ్డీ కలిపి ఇవ్వాలని యాదవ సంఘం పాలేరు డివిజన్ నాయకుడు కూరాకుల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో గొర్రెల మంద వద్ద నిరసన వ్యక్తం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం హయాంలో 18 నెలల క్రితం యూనిట్‌కి రూ.43,700ల చొప్పున మండల కేంద్రంలోనే 60 మంది డీడీలు తీయించారని, నేటికి యూనిట్లు అందలేదన్నారు. వడ్డీ కలిపి ఇవ్వలేని పక్షంలో స్థానికంగా గొర్రెల యూనిట్లు కొనుగోలు చేసి ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, నరేశ్, ప్రసాద్, కోదండం తదితరులు పాల్గొన్నారు.

వాసవీ భవన్ లెక్కలు బహిరంగ పర్చాలి

నేలకొండపల్లి: మండల కేంద్రంలోని వాసవీ భవన్‌కు చెందిన ఆదాయ, వ్యయాల లెక్కలను సభ్యులందరికీ బహిరంగ పరచాలని, గత పాలకులు నేటి వరకు లెక్కలు చూపడం లేదని సభ్యుడు పసుమర్తి శ్రీనివాస్ ఆరోపించారు. ఈ ఘటనపై శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 2017 నుంచి 2024 వరకు వాసవీ భవన్‌కు సంబంధించిన ఖాతా ఉండగా.. వాటిలో జమ చేయకుండా ఇష్టానుసారంగా వినియోగించారని తెలిపారు. ఆదాయం పక్కదారి పట్టినందున సమగ్ర విచారణ చేసి న్యాయం చేయాలని కోరారు.

మిల్లు ఎదుట పత్తి రైతుల ఆందోళన

తిరుమలాయపాలెం: మండలంలోని పాతర్లపాడు స్టేజీ సమీపాన జిన్నింగ్ మిల్లులోని సీసీఐ కేంద్రం వద్ద రైతులు శుక్రవారం ఆందోళనకు దిగారు. ఎర్రగడ్డ గ్రామానికి చెందిన బత్తుల రాధాకృష్ణ రెండు ట్రాక్టర్లలో పత్తిని తీసుకురాగా, నాణ్యత లేదంటూ తిరస్కరించగా.. ఇతరుల పత్తి నాణ్యత లేకపోయినా కొనుగోలు చేస్తుండడంతో ఆందోళనకు దిగాడు. దీంతో రేటు తగ్గించి కొనుగోలుకు అధికారులు ముందుకొచ్చినట్లు తెలిపారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ అధికారులు క్వింటాకు 3 నుంచి5 కేజీలు తీస్తున్నారని ఆరోపించారు.

'ఎస్‌బీఐటీ'లో ప్లేస్‌మెంట్స్



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో కళాశాల చైర్మన్, తదితరులు

ఖమ్మం సహకారనగర్: జెన్‌ప్యాక్ట్ కంపెనీ ఆధ్వర్యాన నిర్వహించిన ప్లేస్‌మెంట్స్‌లో తమ కళాశాలకు చెందిన 88 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ఎస్‌బీఐటీ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ అన్నారు. శుక్రవారం ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాలలో అభినందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. జెన్ ప్యాక్ట్ కంపెనీ ప్రాసెస్ అసోసియేట్ ఉద్యోగాల కోసం ఇంజనీరింగ్, ఎంబీఏ విద్యార్థులకు నిర్వహించిన ఈ డ్రైవ్‌లో వారు అర్హత సాధించారన్నారు. వీరు వరంగల్లులో ఉన్న కంపెనిలో తదుపరి పరీక్ష రాయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ధాత్రి, అకాడమిక్ డైరెక్టర్లు గంధం శ్రీనివాసరావు, శివప్రసాద్, జి.ప్రవీణ్‌కుమార్, రవీంద్రబాబు, శ్రీనివాసరావు, జెన్ ప్యాక్ట్ కంపెనీ హెచ్‌ఆర్ టి.సామ్సన్, కళాశాల ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	ట్రూ లవర్
వినోద	అంబాజీ పేట మ్యారేజి బ్యాండ్
సాయిరాం	యాత్ర 2
ఆదిత్య	లాల్ సలామ్
శ్రీనివాస	ఈగల్
సుందర్	హనుమాన్

- ఖమ్మంగాంధీచౌక్

ఫలితాలుపై దిగాలు..!



కల్లంలో ఆరబోసిన మిర్చి

మిర్చి రైతులను వెంటాడుతున్న తాలు కష్టాలు

- గణనీయంగా తగ్గుతున్న పంట దిగుబడి
- నాణ్యత దెబ్బతినడంతో తక్కువ ధరకే అమ్మాల్సి వస్తున్న వైనం
- రూ.లక్షల్లో నష్టపోతున్న రైతాంగం

కామేపల్లి: ఆరుకాలం కష్టపడిన రైతులకు ప్రకృతి వైపరీత్యాలతో పంట చేతికొచ్చే సమయాన తెగుళ్లు, వైరస్, తాలు రూపంలో నష్టాలను చవిచూడాల్సి వస్తోంది. ఇటీవల కురిసిన అకాల వర్షానికి పంట నాణ్యత దెబ్బతిని దిగుబడి గణనీయంగా తగ్గింది. ముఖ్యంగా మిర్చి పంట సాగు చేసిన రైతులకు తీవ్ర నష్టమే వాటిల్లింది. మిర్చి పంట తాలు శాతం అధికం కావడంతో పంట దిగుబడి తగ్గడంతో పాటు ధరలో భారీ వ్యత్యాసం ఉండి రూ.లక్షల్లో నష్టపోవాల్సి వస్తుంది. మిర్చి పంట కోత తర్వాత



తాలు మిర్చిని చూపిస్తున్న రైతు దుద్దుకూరి శేఖర్

కూడా పంట నాణ్యత తగ్గిపోతుందని.. దీంతో తాలు శాతం అధికమవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పెరిగిన పెట్టుబడులు..

ఎకరా మిర్చి సాగుకు పెట్టుబడి కనీసం రూ.లక్షన్నరకు పైగా ఖర్చవుతుంది. అసలే మిర్చి పంటకు నల్ల, తెల్ల దోమ, ఇతర తెగుళ్లు రైతులను వెంటాడుతుంటే ఈ ఏడాది తాలు రూపంలో రైతులను మరింత నష్టాల్లోకి నెట్టింది. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేయగా పంట చేతికి వచ్చాక పంట నాణ్యత దెబ్బతినడంతో రైతులు ఏమీ

రెండెకరాల్లో 30 క్వింటాళ్ల తాలు..



రెండెకరాల్లో మిర్చి పంటను సాగు చేశా. మొదట్లో పంట బాగానే ఉన్నా.. ఇటీవల కురిసిన వర్షానికో, వాతావరణంలో వచ్చిన మార్పుకో తెలియదు కానీ పంట కోత సమయాన కొద్దిగా తాలు కనిపించింది. మిరప కాయలను కల్లంలో ఆరబెట్టిన కొద్ది పూర్తిగా తాలు కావడంతో తాలు వేరకుండానే మార్కెట్‌కు తీసుకెళ్లా. క్వింటా ఎరుపు మిర్చికి రూ.20 వేలకు పైగా ఉంటే నేను తీసుకెళ్లిన మిర్చికి కేవలం రూ.14 వేలు మాత్రమే పలికింది. దీంతో క్వింటాకు సుమారు రూ.6 వేలు తగ్గడంతో 30 క్వింటాలకు నాకు సుమారుగా రూ.రెండు లక్షలకు పైగా నష్టపోయా.

– జంగా నారాయణరెడ్డి, పండితాపురం, రైతు

నాణ్యత పాటిస్తే మంచి ధర..



మిర్చి పంట కోత తర్వాత తాలు శాతం పెరుగుతుంది. ఎరుపు మిర్చిలో నుంచి తాలు కాయను వేరు చేసి నాణ్యత పాటిస్తే మార్కెట్‌లో మంచి ధర పలుకుతుంది. లేకుంటే పంటను నిల్వ చేసుకునే అవకాశం కూడా ఉంటుంది.

– భూక్యా తారాదేవి, ఏఓ, కామేపల్లి

చేయాలో అర్థం కానీ పరిస్థితి నెలకొంది. మిర్చి కోతకు కూలీలకు అధిక ధర చెల్లిస్తుండగా.. తాలు ఏరే సమయాన అధిక ఖర్చవుతుందని రైతులు వాపోతున్నారు. ఈనేపథ్యాన కొంతమంది రైతులు అసలు తాలు ఏరే పరిస్థితి లేదంటూ అలాగే విక్రయిస్తున్నారు. దీంతో మార్కెట్‌లో పంట నాణ్యత లేదని తక్కువ ధరకే వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. తాలు కారణంగా పంట దిగుబడి తగ్గడమే కాక ధరలో కూడా సగానికి సగం ఉంటుందని రైతులు వాపోతున్నారు.

డేటా ఎంట్రీ పకడ్బందీగా నిర్వహించాలి



డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ

తిరుమలాయపాలెం: ప్రజాపాలనలో భాగంగా మహాలక్ష్మి పథకం కింద రూ.500 గ్యాస్ కనెక్షన్ కోసం వచ్చిన దరఖాస్తుల డేటా ఎంట్రీని పకడ్బందీగా చేపట్టాలని జెడ్పీ సీఈఓ అప్పారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని పిండిప్రోలు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఆయన గ్రామ పంచాయతీలో చేస్తున్న సర్వేను పరిశీలించారు. దరఖాస్తులో గ్యాస్ ఏజెన్సీ పేరు, వినియోగదారుడి నంబరు సేకరించాలని, కుటుంబం యూనిట్‌గా దరఖాస్తులను పరిశీలించాలని సూచించారు. లబ్ధిదారుల పరిశీలనలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పారదర్శకంగా వేగవంతంగా సర్వే పూర్తి చేయాలన్నారు. ఈ మేరకు గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనుల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చుంచు శ్రీనివాసరావు, ఎంపీఓ రాజేశ్వరి, పంచాయతీ కార్యదర్శి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

ఖమ్మంవన్‌టౌన్: వెట్టి చాకిరి, బాల కార్మిక వ్యవస్థలను నిర్మూలించాలని బాలల సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ భారతీరాణి అన్నారు. శుక్రవారం జాతీయ బాండెడ్ లేబర్ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ సంస్థ, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఆధ్వర్యాన నగరంలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ మీటింగ్ హాల్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. 2030 కల్లా ఈ వ్యవస్థను రూపుమాపేందుకు ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మానవ అక్రమ రవాణా విభాగం బాధ్యుడు నర్సింహారావు మాట్లాడుతూ... అక్రమ రవాణాకు సంబంధించి ఏదైనా సమస్య ఉత్పన్నం అయితే వెంటనే డయల్ 100, 112లకు కానీ, 1800-102-7222లకు ఫోన్ చేసి సమాచారం తెల



మాట్లాడుతున్న భారతీరాణి

పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐడీ సంస్థ కోఆర్డినేటర్ కె.శ్రీనివాస్, ఏహెచ్‌టీయూ నర్సింహారావు, కౌన్సిలర్ వి.మాధవి, రాజేశ్, లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.భద్రం, రఘుబాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్రం



మాట్లాడుతున్న పగడాల మల్లేశ్

ప్రజా వ్యతిరేక విధాలను అవలంబిస్తున్న కేంద్రం

ఖమ్మంఅర్బన్/రఘునాథపాలెం: కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఈ నెల 16వ తేదీన నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సీపీఐ నగర సహాయ కార్యదర్శి పగడాల మల్లేశ్ పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని కొత్తగూడెం సీపీఐ కార్యాలయంలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన ప్రసంగించగా.. బంద్‌ను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యాన రఘునాథపాలెంలో ర్యాలీ తీశారు. బీజేపీ తన పదేళ్ల పాలనలో రైతాంగ, కార్మిక, కర్షక, ప్రజల సమస్యలను పరిష్కరించలేదన్నారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు చింతకాయల వెంకటేశ్వర్లు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పేరబోయిన వెంకన్న, 14, 15 డివిజన్ కార్యదర్శులు ప్రధానపు రామనాథం, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం శాఖ కార్యదర్శి రావుల హనుమంతరావు, చాగంటి వెంకటనరసయ్య, పొట్ట ప్రసాద్, అమరారపు ఉపేందర్, కొయ్యల శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

స్వామినాథన్‌కు భారతరత్న హర్షణీయం

ఖమ్మంవ్యవసాయం: మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుతో పాటు వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ స్వామినాథన్, మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్‌లకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించడం హర్షణీయమని జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు నల్లమల వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.స్వామినాథన్ వ్యవసాయ రంగంపై చేసిన సిఫారసులను అమలు చేయాలన్నారు.

పీవీకి ఘన నివాళి...

ఖమ్మం మామిళ్లగూడెం: సోనియాగాంధీ సర్గీయ మాజీ ప్రధాని పీవీ నరసింహారావును అవమానిస్తే నరేంద్రమోదీ భారతరత్న ఇచ్చి గౌరవించారని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి అన్నారు. పీవీకి భారతరత్న ప్రకటించడం పట్ల శుక్రవారం బీజేపీ నేతలతో కలిసి లకారం ట్యాంక్ బండ వద్ద పీవీ విగ్రహానికి బీజేపీ జిల్లా



పీవీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

అధ్యక్షుడు గల్లా సత్యనారాయణతో నివాళులర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సీనియర్ నాయకులు గెంటెల విద్యాసాగర్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, ఉపాధ్యక్షులు మంద సరస్వతి, చంద్రశేఖర్, లక్ష్మీనారాయణగుప్తా, జిల్లా నాయకులు దనియాకుల వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం



కేక్ కట్ చేస్తున్న సంఘం ప్రతినిధులు

ఖమ్మంఅర్బన్: ఖమ్మం జిల్లా గ్రానైట్ లోకల్ ట్రేడర్స్ – మార్కర్స్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గౌరవ సలహాదారులు అదాలత్ నరేందర్, బండి కృష్ణారావు, అధ్యక్షులు వెంపటి ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడిగా తక్కెళ్లపల్లి అశోక్, ఉపాధ్యక్షులుగా నునావత్ కిషన్, అబ్దుల్ రహీం, కార్యదర్శిగా ఎస్.కె.జానీ, కోశాధికారిగా మారబోయిన నవీన్‌కుమార్, జాయింట్ సెక్రటరీలుగా కత్రం శేషగిరి, బొర్లే కృష్ణ, ఈసీ సభ్యులుగా నామాల నర్సారావు, ఎస్.కె.ఫారిక్, లింగంపల్లి శ్రీనివాస్ నాయుడు, అక్కినపల్లి శ్రీకాంత్, నల్లగట్ల వెంకటేశ్వరరావు, గుండెబోయిన రమేశ్, దొరేపల్లి గంగరాజు, మదిశెట్టి రామ్మూర్తి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంఘం అసోసియేషన్ ఆధ్వర్యాన ఘనంగా నూతన కమిటీని సన్మానించారు. సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

ఏఐఆర్ జాతీయ కమిటీ సభ్యుడిగా వీరభద్రం

ఖమ్మంరూరల్: మండలంలోని కస్నాతండాకు చెందిన గిరిజన, సీపీఎం నాయకుడు భూక్యా వీరభద్రం ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. శుక్రవారం న్యూఢిల్లీలోని ఏకేభవన్‌లో నిర్వహించిన సంఘం సమావేశాల్లో తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉద్యమనేత వీరభద్రంను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వీరభద్రంకు అభినందనలు తెలిపారు.

ఎరువుల దుకాణాల తనిఖీ



కొండాపురంలో రిజిస్టర్లను పరిశీలిస్తున్న ఏడీఏ విజయ్‌చంద్ర

ఖమ్మంరూరల్: మండలంలోని కొండాపురం, ముత్తగూడెం, ఎంవెంకటాయపాలెం, పల్లెగూడెం, తీర్థాల గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను కూసుమంచి ఏడీఏ ఎస్.విజయ్‌చంద్ర శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ బోర్డ్, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించాక ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఎరువులు, పురుగుమందులు ఇచ్చినప్పుడు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ వి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'చలో నల్లగొండ'ను విజయవంతం చేయాలి

ఖమ్మంవన్‌టౌన్: కృష్ణా నది జలాలలో తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం బీఆర్‌ఎస్ ఆధ్వర్యాన నిర్వహించనున్న చలో నల్లగొండ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, మాజీ రాష్ట్ర విత్తనాభివద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావులు పిలుపునిచ్చారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మధిర నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యాన నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమానికి సం



మాట్లాడుతున్న కొండబాల, పక్కన జెడ్పీచైర్మన్

బంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నైపుణ్యాల పెంపునకు క్రీడలు దోహదం..

ఖమ్మం సహకారనగర్: విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచే క్రీడల్లో పాల్గొనడం ద్వారా వారిలో క్రీడా నైపుణ్యాలు మెరుగుపడతాయని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో నిర్వహించిన స్పోర్ట్స్‌మీట్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రీడలు విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచి వారు ఉన్నతంగా ఎదిగేలా దోహదపడతాయన్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, డైరెక్టర్ చింతనిప్పు సుకన్యలు మాట్లాడుతూ.. తమ పాఠశాల విద్యార్థులకు చదువుతో పాటు క్రీడ, సాంస్కృతిక కార్యక్రమాల్లో ముందుండేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. తొలుత విద్యార్థులు ఫ్లాగులతో నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ అందరిని ఆకట్టుకోగా జెడ్పీచైర్మన్ జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించి అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

గోశాలకు రూ. 57 వేల దాణా వితరణ



దాణా అందజేస్తున్న సేవా సమితి ప్రతినిధులు

ఖమ్మంగాంధీచౌక్: పుష్యమాసం బహుళ అమావాస్య సందర్భంగా నగరంలోని గొల్లగూడెం ఓం శ్రీ కృష్ణ గోశాలకు శుక్రవారం శ్రీ స్తంభాద్రి సేవా సమితి ఆధ్వర్యాన రూ. 57 వేల విలువైన దాణాను వితరణ చేశారు. పలువురు దాతలు, అమెరికాలో ఉన్న ఆశ్వి అందించిన నగదుతో మినప, పెసర, కంది చున్నీలు, కూరగాయలు, పండ్లు, వరి గడ్డి వంటి దాణాలను గోశాల నిర్వాహకులకు అందించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీనరసింహారావు, కార్యదర్శి పెనుగొండ శ్రీనివాసరావు, సూరినేటి మల్లేశం, పెనుగొండ సాయికుమార్, జల్లేపల్లి శ్రీరాంరావు, పి.ఉమాశంకర్, బజ్జూరి రమణారెడ్డి, సోమారపు సుధీర్‌కుమార్, సూర్యనారాయణ, మోతుకూరి భద్రయ్య, చెరుకూరి రామారావు, రామ్మోహన్ రావు, గోశాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

అనాథ మృతదేహాలకు అంత్యక్రియలు

ఖమ్మం వైద్యవిభాగం: నగరంలో ఇటీవల ఖమ్మం, డోర్నకల్ రైల్వే పోలీసుల పరిధిలో రైలు పట్టాలపై గుర్తు తెలియని రెండు మృతదేహాలు పడి ఉండడంతో వాటిని ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. మృతదేహాల కోసం ఎవ్వరూ రాకపోవడంతో పోలీసులు అన్నం ఫౌండేషన్‌కు సమాచారం ఇవ్వగా వారు ఆ రెండు మృతదేహాలకు శుక్రవారం బల్లేపల్లిలోని వైకుంఠధామంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



మృతదేహాల వద్ద ఫౌండేషన్ బాధ్యులు

ఘనంగా పీఆర్టీయూ ఆవిర్భావం



స్వీట్లు తినిపించుకుంటున్న సంఘం నేతలు

కామేపల్లి: పీఆర్టీయూ 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం మండల పీఆర్టీయూ సంఘం ఆధ్వర్యాన గోవింద్రాల కాంప్లెక్స్‌లో ఘనంగా నిర్వహించి ఉపాధ్యాయులకు స్వీట్లు పంపిణీ చేశారు. తమ సంఘం ఉపాధ్యాయుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో సమర్థంగా పని చేస్తుందని సంఘ నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మండలాధ్యక్షుడు గుడిపూడి శ్రీనివాసరావు, అసోసియేట్ అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నాగిరెడ్డి, నాయకులు వెంకన్న, పవన్, హనుమంతరావు, శశికళాధర్, సునీత, లలితకుమారి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మట్టి తవ్వకాలపై బహిరంగ విచారణకు సిద్ధమా?

కూసుమంచి: జీళ్లచెరువులో మట్టి తవ్వకాల్లో అక్రమాలు జరుగలేదని, జాతీయ రహదారికే మట్టిని తరలించారని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని, దీనిపై బహిరంగ విచారణకు సిద్ధమా అని పలువురు మండల కాంగ్రెస్ నాయకులు సవాల్ విసిరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు మాట్లాడారు. నాడు ఎమ్మెల్యేగా ఉన్న కందాల ఉపేందర్‌రెడ్డితో పాటు ఎమ్మెల్సీ తాతా మధు అండదండలతోనే బీఆర్‌ఎస్ నాయకుడు, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ అనేక అక్రమాలకు పాల్పడ్డాడని, అధికారులు జీళ్లచెరువులోని ఆలయ మట్టిని తరలించినట్లు తేల్చి చెప్పినా కూడా అతన్ని వారు సమర్థించడం సిగ్గుచేటన్నారు.బీఆర్‌ఎస్ నాయకులు తమ తప్పిదాలను కప్పిపుచ్చేందుకు మంత్రి పొంగులేటిపై విమర్శలు చేస్తున్నారని, దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని నాయకులు పేర్కొన్నారు. ప్రజలు



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఎవరు తప్పుచేస్తున్నారో గమనించి వారికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొరివి వెంకటరత్నం, మాజీ ఎంపీపీ ఎడవెల్లి ముత్తయ్య, ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, నాయకులు ఎండీ హఫీజుద్దీన్, ఎడవెల్లి రాంరెడ్డి,, బజ్జూరి వెంకటరెడ్డి, సుధాకర్‌రెడ్డి, బారి వీరభద్రం, రమేశ్‌రెడ్డి, చిలకబత్తిన రామారావు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమార్కుల్లో వణుకు

జీళ్లచెరువు ఘటనతో ఆక్రమణలపై ఆరా

కూసుమంచి: మండలంలోని జీళ్లచెరువుల ఆలయ భూముల నుంచి అక్రమంగా మట్టి తరలించిన ఘటనలో డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ సహా నలుగురిని పోలీసులు అరెస్ట్ చేయగా అక్రమార్కుల్లో వణుకు మొదలైంది. మండలంలోని పలు గ్రామాల్లోనూ మట్టి తవ్వారని ఫిర్యాదులు అందగా... వీటితో పాటు భూఆక్రమణలు, కబ్జాలపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని ఆయన ఆదేశించడంతో పోలీసులు దర్యాప్తు చేపడుతుండగా ఆక్రమణ, కబ్జాదారుల్లో ఆందోళన మొదలైందని సమాచారం.

తవ్వకాలపై సమగ్ర విచారణ జరపాలి...

నేలకొండపల్లి: మండలంలోని అమ్మగూడెం ఆలయ భూముల్లో అక్రమంగా మట్టి తవ్విన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు సమగ్ర విచారణ జరిపించాలని రాజేశ్వరపురం సొసైటీ చైర్మన్ తన్నీరు కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. ఈమేరకు ఆలయ భూములను ఆయన శుక్రవారం పరిశీలించి మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా మట్టి తరలించిన ఘటనలో రూ.లక్షలు చేతులు మారాయని తెలిపారు. ఈమేరకు అధికారులు పూర్తిస్థాయిలో విచారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రబోయిన నర్సయ్య ఇస్లావత్ బాలాజీ, సైదులు, విష్ణు, శివ తదితరులు పాల్గొన్నారు.